నేటి దినపత్రిక
# సూర్య
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,2 ఫిబ్రవరి 2024


## మరో ఐదుగురు బి.ఎల్.ఓ.ల సస్పెన్షన్

**భీమవరం,మేజర్‌న్యూస్** :ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సవరణలో భాగంగా విధులు యందు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన 5 మంది బిఎల్ఓ లను సస్పెండ్ చేసి,పూర్తి విచారణకు ఆదేశిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఉత్తర్వులు జారీ చేశారు.బి ఎల్ ఓలుగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సస్పెండ్ అయిన వారిలో భీమవరం నియోజకవర్గం పిఎస్ నెంబర్–72 వెల్ఫేర్ సెక్రటరీ జె.చంటి, పిఎస్ నెంబర్ –165 వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సెక్రటరీ కె.నాగ వెంకట తేజ,పాలకొల్లు నియోజకవర్గం పిఎస్ నెంబర్–154 తిలపూడిలపూడి వీఆర్వో ఎవిఎస్ సుబ్రమణ్యం, నర్సాపురం నియోజకవర్గం పిఎస్ నెంబర్–30 ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్ బి.అనిత, ఉండి నియోజకవర్గంపిఎస్ నెంబర్–23 వెల్ఫేర్ అసిస్టెంట్ కెవివి.సత్యనారాయణ ఉన్నారు. ఇదే విషయమై గత నెల 29న ఇద్దరు బిఎల్వోలు సస్పెండ్ కాగా, ఇప్పటివరకు మొత్తం 7 మంది బిఎల్ఓలను సస్పెండ్ కావడం జరిగింది.

## తహసీల్దార్ బి.సోమశేఖర్‌కు పదోన్నతి

సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా నియామకం



**ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్ :** ఏలూరు అర్బన్ మండలం తహసీల్దార్ బి. సోమశేఖర్‌కు పదోన్నతి లభించింది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ప్రభుత్వం పదోన్నతికల్పిస్తూ ఏలూరు జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారిని సోమశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ కు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు.

### జిల్లాకు తొలి విడత 3లక్షల 52 వేల 275

# కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

-వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జెసి

ఏలూరు,మేజర్‌న్యూస్ :విజయవాడ ఏపీ సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రెవెన్యూ, రీసర్వే 3దశ, ఇనామ్ అండ్ అసైన్డ్ భూములు, స్త్రీ,శిశు సంక్షేమం–ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ పథకం,ఆరోగ్యం,వైద్యం,కుటుంబ సంక్షేమం,జగనన్న ఆరోగ్య సురక్ష,ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పీ,ఆర్డీ, ఎన్ఆర్ఈజిఎస్–కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి,తాగునీరు,ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు, సిసిటివి ప్రాజెక్టు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిడా.కెఎస్.జవహర్‌రెడ్డి సమీక్షించారు.ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు జిల్లాలో ఇంటర్‌పరీక్షలనిర్వహణకుపటిష్ఠ ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో 35,949 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసేందుకు 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు.పరీక్షలుప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడమైనదని కలెక్టర్ వివరించారు.జిల్లాకు ఇంతవరకు




3,52,275 కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు అందగా,వాటిని పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టి ఇప్పటివరకు 2,62,326 కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.ఎస్.శర్మిష్ట, ఐసిడిఎస్ పిడిపద్మావతి,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.రాజీవ్‌డిఈఓ శ్యాంసుందర్, డివిఈఓ బి. ప్రభాకరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిజెపి విజయం తథ్యం

### పార్టీ కార్యాలయం ప్రారంభించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి





**భీమవరం, మేజర్ న్యూస్:** బిజెపికి దేశ వ్యాప్తంగా ప్రజల ఆశీర్వాదం ఉందని ఆపార్టీరాష్ట్రఅధ్యక్షురాలుదగ్గుబాటిపురందేశ్వరి చెప్పారు.పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో నరసాపురం పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఇక్కడ నుంచే రాష్ట్రంలోని మిగిలిన 24 పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన ఎన్నికల కార్యాలయాల ప్రారంభంతో బిజెపి ఎన్నికల శంఖారావం పూరించిందన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని మరోసారి ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రధాని మోడీ 10 ఏళ్ల కాలంలో దేశానికి సుపరిపాలన అందించడం ప్రజలు చూసారన్నారు. ప్రజలు సుస్థిర, సమర్థవంతమైన, అవినీతి రహిత పాలన కోరుకుంటున్నారన్నారు.బిజెపికి 350 సీట్లు వస్తాయని.రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యమని రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు.2014 లో 282 సీట్లు,2019 లో 303 సీట్లు గెలుచుకున్న బిజెపి 2024 సార్వత్రిక ఎన్నికల్లో 350 సీట్లు గెలుచుకుంటుందని ప్రజలు విశ్వశిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత టిడిపి, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాల పై పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. తలలేని మొండెంగా రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందన్నారు. గత,ప్రస్తుత స్టిక్కర్ల ప్రభుత్వాలని ఆరోపించారు. కేంద్రం పథకాలకు తమ స్టిక్కర్లు వేసుకొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన జరుగుతోందని ఆరోపించారు. ఎవరైనా విధాన లోపాలు ఎత్తిచూపితే వ్యక్తిగత దాడులు, లేదంటే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు.

**జనసేనతో విడిపోలేదు..** జనసేన పార్టీతో విడిపోయినట్లు ఎక్కడా చెప్పలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ వచ్చే వరకు చేర్పులకు, తొలగింపులకు అవకాశం

– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**భీమవరం,మేజర్‌న్యూస్** :స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గురువారం రాత్రి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు పూర్తి అయ్యే వరకు ఓటర్ల నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. అయితే ఫారం 7, ఫారం 8 లు స్వయంగా ఓటరు మాత్రమే దరఖాస్తు చేయాలనీ, వారి తరపున చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసారు. ఓటర్ల జాబితా తుది ప్రచురణ అనంతరం కొన్ని పెండింగ్ అంశాలు ఉన్నాయని ఫోటోలు సక్రమంగా లేనివి, డూప్లికేట్స్,తప్పుగా పేర్లు నమోదైనవి,పెండింగ్ ఉన్న డెత్ కేసుల,తప్పు డోర్ నెంబర్లు గలవి,జంక్ డోర్ నెంబర్లు, ఒకే ఇంట్లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి,ఒకే కుటుంబం నుండి వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటు కలిగిన వారివి తిరిగి పరిశీలించడం జరుచున్నదన్నారు.స్థానికంగా నివాసం ఉండే వారందరికీ ఓటు హక్కు తప్పనిసరిగా కల్పించడమే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతికూల వార్తలపై పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వై.దుర్గా కిషోర్, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దార్ యం.సన్యాసిరావు, యస్‌పి బియంఆర్పిపి గిరిబాబు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు కామన నాగేశ్వర రావు వైఎస్ఆర్సిపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, కాటూరి కరుణాకర్ బిఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన దళితులు

దళితులకు అండగా జనసేన
**నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్**

**పెంటపాడు/తాడేపల్లిగూడెం మేజర్ న్యూస్:** దళితులకు అన్ని



రకాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు సజ్జ సుబ్బు, కొనగళ్ళ హరినాథ్ ఆధ్వర్యంలోపెంటపాడు కూనగారి పేటకు చెందిన యువత సుమారు 50 మంది జనసేన పార్టీలో చేరారు. బొలిశెట్టి శ్రీనువాస్ మాట్లాడుతూ దళితులకు మాయమాటలు చెప్పి అందరం ఎక్కిన తర్వాత అన్ని రకాలుగా మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ అనీ ఈ వైసీపీ ప్రభుత్వం దళితులపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, మహిళ నాయకురాలు కసిరెడ్డి మధులత, పెనుబోతుల సోమలమ్మా, చాపల రమేష్, మలబాకు చిట్టి, మన్నిడి రమేష్, నేదురు స్వామి నాయుడు, ముఖేష్, బొబ్బిలి శ్రీనివాస్, దిద్దే మధు, మాండ్ నేతి బాబు, దిద్దే సాయిబాబు, మూర్చ మహేష్ గెద్దాడ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకారం



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెం రూరల్ ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజనగరం ఎస్సైగా పనిచేస్తూ బదిలీ పని చేసి తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సైగా విధులులో చేరారు.ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రాజు భీమవరం రూరల్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు.

## పోలింగ్ స్టేషన్లలో నూరుశాతం మౌలిక సదుపాయాలు

– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**భీమవరం,మేజర్‌న్యూస్** :భీమవరం మండలం చినమిరం, రాయలం, పురపాలక సంఘం పరిధిలో 19,25,32 వార్డుల్లో పోలింగు స్టేషన్లను సంబంధిత అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగు స్టేషన్లో మౌలిక వసతులు ఏర్పాటుకు పక్కాగా చర్యలని అధికారులను ఆదేశించారు.అలాగే పోలీస్ స్టేషన్ లోపలికి వెలుపలకు రాక పోకలకు వీలుగా రెండు వేరువేరు ద్వారాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాలల పోలింగు స్టేషన్ల వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి, పట్టణ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్స్,అంగన్వాడీ సెంటర్లను,తదితర వాటిని మున్సిపల్ కమీషనర్ నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు.చినమిరం,రాయలం పోలింగ్ స్టేషన్లులలో టాయిలెట్స్,ర్యాంపులు నిర్మాణ పనులను పరిశీలించి,ఈ సాయంత్రం కల్లా పనులు పూర్తిచేసి ఫోటోలు వాట్సప్ పెట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి జివికె మల్లిఖార్జునరావు,జిల్లా ఆర్ అండ్ బి అధికారి బి.లోకేశ్వరరావు,



తహాశీల్దారు వై.రవికుమార్, పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల,మున్సిపల్ ఇంజనీరు పి.త్రినాధ రావు, సూపర్వైజర్లు, బిఎల్వోలు, పురపాలక, మండల సర్వేయర్లు, వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో రూ.3కోట్ల 84 లక్షల విలువైన 6 కిలోల బంగారం స్వాధీనం

**– 10మంది అరెస్టు : ఎస్పియు రవి ప్రకాష్ వెల్లడి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో గురువారం బంగారం అక్రమ రవాణా వెలుగు చూసింది. రూ 3 కోట్ల 84 లక్షలు విలువైన 6 కిలోల బంగారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భీమవరం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ యు రవిప్రకాష్ వివరాలు వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కోరుకొండ ప్రాంతాలకు చెందిన చిలకల సాయికిరణ్, కోళ్ల వెంకట తాతారావు, చిలకల అరవింద్, బొక్కా వీర సాయి, వంకా వెంకటేష్, గూన వీర వెంకటరమణ, దాసరి గణేష్, గొడ్డు పైడిరాజు, అవిడి హేమంత్ వినయ్ బండి వాసు అనే వ్యక్తులు నెల్లూరు జిల్లా గుడూరు నుండి రాజమహేంద్రవరానికి బంగారం అక్రమ రవాణా చేస్తున్నారు. వీరు గుడూరులో శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కారు. రాజమహేంద్రవరంలో తనిఖీ ఎక్కువుగా ఉంటుందని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లో దిగి రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం వెళ్లాలని ప్రయత్నం చేశారు. అయితే ముందుగా అందిన సమాచారంతో ఎస్పీ యు రవిప్రకాష్ ఆదేశాల మేరకు డిఎస్పీ బి శ్రీనాథ్ పర్యవేక్షణలో భీమవరం టూటౌన్ సిఐ జి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి గురువారం టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డులో అక్రమ రవాణా చేస్తున్న బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# 'గూడెం' నుంచి సిద్ధానికి సన్నద్ధం

**పార్టీ శ్రేణులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం 'కొట్టు'**
**175 సీట్లు గెలుచుకునేందుకు అందరం కృషి చేయాలి**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ వైయస్సార్సీపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం బహిరంగ సభ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరులో ఈనెల 3వ తేదీ శనివారం జరగనుంది. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి సిద్ధానికి సన్నద్ధమవుతూ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ గురువారం కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. దీనికి ఏలూరు నుంచి పార్టీ సీనియర్ నాయకులు ఘంటా ప్రసాద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో 175 కి 175 స్థానాలు గెలిచేలా పక్కా ప్రణాళికలు రూపొందించారని, దానికి అనుగుణంగా మనమంతా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. సిద్ధం సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామం నుంచి, ప్రతి వార్డు నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు తరలి రావాలని పిలుపునిచ్చారు. దీనికోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. వైకాపా జిల్లా సీనియర్ నాయకులు ఘంటా ప్రసాద రావు మాట్లాడుతూ ఏలూరులో జరగనున్న సిద్ధం సభకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



ప్రాతినిధ్యం వహిస్తున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి విశేషమైన స్పందన కనిపిస్తుంది అన్నారు. తమ అంచనాలకు మించి సిద్ధం సభకు తరలిరావడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మంత్రి కొట్టు సారధ్యంలో చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, యూత్ లీడర్ కొట్టు విశాల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపత్ రావు కృష్ణారావు, పలువురు సొసైటీ చైర్మన్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి నేత సోమేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన దగ్గుబాటి పురందేశ్వరి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నరసాపురం జిల్లా బీజెపి ఉపాధ్యక్ష్యులు నరిశే సోమేశ్వరావు తండ్రి నరిశే వీర్రాజు కొన్ని రోజులక్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో నరిశే సోమేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి. ముందుగా నరిశే వీర్రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షరాలు దగ్గుబాటి పురందేశ్వరి కుటుంబ సభ్యులతో, స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు ,రాష్ట్ర బిజెపి కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస వర్మ జిల్లా బిజెపి అధ్యక్ష్యులు నార్ని తాతాజీ , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షరాలు బొల్లిన నిర్మల తాడేపల్లిగూడెం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదప్రోలు వీరరాఘవులు , పసుపులేటి వెంకట రామారావు పెంటపాడు రూరల్ మండల అధ్యక్ష్యులు దత్తు ప్రసాద్, పత్సా రామకృష్ణ, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఫిబ్రవరి ఒకటవ తేది గురువారం ఉదయం నుండే కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరఫరా చేసే నిత్యవసర సరుకులు పంపిణీ ఫిబ్రవరి ఒకటో తేది గురువారం ఉదయం నుండి ప్రారంభించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు.మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండియు)ఆపరేటర్లు గురువారం నుండి ప్రతిరోజు ఉదయం 7 గంటలకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం,బియ్యం,పంచదార వంటి నిత్యవసర సరుకులను ఫిబ్రవరి ఒకటో తేది నుండి 17 తేది వరకు కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేసేలా ఆదేశించామన్నారు. విటమిన్ ఏ,ఫోలిక్ యాసిడ్,విటమిన్ బి12,ఐరన్ కలిపిన పోషక విలువలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేయుచున్నందున కార్డుదారులు ఆ బియ్యాన్ని వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వీటితోపాటు పట్టణంలోని కార్డుదారులకు పోషక విలువలతో కూడిన చిక్కి గోధుమ పిండిని కేజీ 16 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కార్డుదారులు ప్రభుత్వం సరఫరా చేసే పోషక విలువల పోర్టిఫైడ్ బియ్యం,గోధుమ పిండిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లాలోని కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.చౌక ధరదుకాణాల డీలర్లు ఎండియు ఆపరేటర్ల ద్వారా గురువారం ఉదయం నుండి సరుకుల పంపిణీ ప్రారంభి ంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిత్యావసర సరుకుల పంపిణీ లో ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫోన్ చేయవ చ్చునని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆ ప్రకటనలో తెలిపారు.

## నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ శ్రీ ఓకుళ్ళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఏలూరు వాస్తవ్యులు గరికపాటి శ్రీదేవి రూ1లక్ష విరాళాన్ని ఒకలమాత నిత్యాన్నదాంట్ ట్రస్ట్ వద్ద సిబ్బందికి అందించారు. అన్నదాన అధికారులు దాతకు విరాళ పత్రము స్వామివారి ప్రసాదాలను అభినందనలు తెలిపారు.

సూర్య

పశ్చిమ గోదావరి

శుక్రవారం

2 ఫిబ్రవరి 2024



# జన సైనికుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ధర్మరాజు



### జనసేన పార్టీ ఆధ్వర్యంలో 50 వేలు ఆర్థిక సహాయం

**నిడమర్రు,మేజర్‌న్యూస్ :** నిడమర్రు గ్రామ జనసైనికుడు నీలి అప్పన్న కుమారుడు నీలి దుర్గాప్రసాద్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించటం జరిగింది. కుటుంబ సభ్యుల్ని గురువారం కలిసి పరామర్శించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అనంతరం వారి కుటుంబ సభ్యులకు నిడమర్రు గ్రామ జనసైనికులు పత్సమట్ల ధర్మరాజు కలిసి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు,కొట్టె సాయి,మీసాల హరి బాబు,కొట్టె సత్య నారాయణ, కన్నాజీ చిన్ని, చల్లంశెట్టి రమేష్, దేవిరెడ్డి సుబ్బారావు,సూరత్తుల అయ్యప్ప, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేసిన సర్పంచ్ సురేష్ కుమార్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి కలటూరు గ్రామం శివారు తట్ర గ్రామానికి చెందిన మాణికల శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతిచెందాగా,గురువారం గ్రామ సర్పంచ్ రాఘవరపు సురేష్ కుమార్ వైయస్సార్ బీమా పథకం ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు బాధితుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ వైయస్సార్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరై నట్లు, త్వరలోనే రూ.90,000లు బ్యాంక్ అకౌంట్ లో జమవుతాయని తెలిపారు. ఈ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ రెడ్డి గోపిరాజు, ఉప సర్పంచ్ పుసునూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 3న గూడెంలో వాడపల్లి వెంకన్న ఏడు ప్రదక్షిణలు, కళ్యాణం

## ఏర్పాట్లు పరిశీలించిన దేవాదాయ శాఖ మంత్రి 'కొట్టు'



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్ నిర్వహణలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ధర్మ ప్రచార మహోత్సవాలలో భాగంగా ఈనెల మూడో తేదీ శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏడు ప్రదక్షిణలు, కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ ప్రచార మహోత్సవం లో భాగంగా ఈనెల మూడో తేదీ శనివారం సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏడు ప్రదక్షిణలను స్థానిక బలుసులమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల మూడో తేదీ శనివారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సుమారు రెండు గంటలసేపు భక్తులకు ఏడు ప్రదక్షిణలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆరు గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం ప్రారంభం అవుతుంది అన్నారు. భక్తులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిపోలు రాము, గార్లపాటి వీరకుమార్, వాడపల్లి దేవస్థానం ఈవో సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి డి ఈ కోటేశ్వరావు, టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్‌తల సేమియా భవనంలో 6గురు తల సేమియా చిన్నారులకు గురువారం రక్తమార్పిడి నిర్వహించారు. డాక్టర్ ఆర్ఎస్ఆర్కే వరప్రసాద్ రావు తలసేమియా చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సూచించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తల సేమియా చిన్నారులతో పాటు సహాయకులకు ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత ఎలక్ట్రికల్ రిటైర్డ్ ఏఈ గున్నం రామారావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీసీతారాం,డాక్టర్ వరప్రసాదరావు,కడియాల కృష్ణారావు, గున్నం రామారావు, కమిటీ సభ్యుడు టి రామారావు, రత్నాకర్ రావు, పిఆర్‌ఓ కే.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి

### తిరుమాణి నాగరాజు



**నర్సాపురంరూరల్,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాలోని దెందులూరులో శనివారం జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ తిరుమా ణి నాగరాజు కోరారు. గురువారం నరసాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాలకు సంబంధించి అభిమానులు కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున హాజరుకావాలని నాగరాజు కోరారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



**ఏలూరు విద్యా విభాగం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ఏలూరు జిల్లా శాఖ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి ఏ. సల్మాన్ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల డిమాండ్ లో భాగంగా మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ వెంటనే అమలు చేస్తూ మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు తక్షణం కల్పించాలని,అదేవిధంగా మున్సిపల్ ఉపాధ్యాయులు ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యేందుకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరిగా వయో పరిమితి సడలింపు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా ప్రెసిడెంట్ రామారావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని దీనితోపాటు మున్సిపాలిటీ కార్పొరేషన్లకు ఎంఈఓ డివై ఈవో పోస్టులు మంజూరు చేయాలి ఆయన కోరారు. జిల్లా సెక్రెటరీ బి రెడ్డి దొర మాట్లాడుతూ మరి ముఖ్యంగా పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కొత్తగా మున్సిపల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలంటూ అప్రెంటిస్ విధానం పునరుద్ధరణ నిర్ణయం విరమించుకోవాలని ఆయన కోరారు. మా ప్రతి డిమాండ్లను పరిష్కరించేంతవరకు పోరాడుతూనే ఉంటామని మా డిమాండ్లు అమలు చేయని పక్షంలో రానున్న కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గం అధ్యక్ష ,కార్యదర్శులు కే.ఆనంద్ కుమార్,ఏ శ్రీనివాసరావు, ఏ.సుహాసిని, పి.జోస్నా, జే .శాంత్ కుమార్, కే.రమాదేవి, పి.ప్రకాష్ రావు, కే.ప్రకాష్, ఎం ఎస్ ఎన్ మూర్తి, ఎల్విఆర్ రత్న కుమార్ ,తదితర ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేజీహెచ్ స్కూలుకు బ్యాంక్ ఆఫ్ బరోడా వితరణ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక కస్తూరిబా హై స్కూలుకు పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ ప్రతినిధులు ఆర్ ఓ వాటర్ ఫిల్టర్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు కొల్లు హేమంత్, రవికుమార్, రామకృష్ణ, కార్తీక్‌లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని,త్రాగునీటి వల్లవస్తున్న అనేకఅనారోగ్యాలను నిర్మూలించేందుకుశుద్ధి చేసిననీటిని అందించే ప్లాంట్ నుఅందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హై స్కూల్ సెక్రటరీ జి వి ఎస్ శేఖర్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడాచేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్యాంకు ద్వారా అనేక చోట్లసేవా కార్యక్రమాలు చేపడుతున్నారని,మరింత ముం దుకు సాగాలన్నారు .హైస్కూల్‌ప్రెసిడెంట్ శేఖర్, ప్రధానోపాధ్యా యులురాజుసిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి జగన్

### ప్రభుత్వ విప్ ముదునూరి





**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్** :మహిళల ఆర్థిక పరిపుష్టికి వెలుగులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెంలో గురువారం డ్వాక్రా మహిళలకు ఏర్పాటు చేసిన నాలుగో విడత వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపురం మండల ంలోని లక్ష్మణేస్వరం, లింగ బోయినచెర్ల ,సారవ, తూర్పు తాళ్ళు, వేముల దీవి ఈస్ట్ ,వేములదీవి వెస్ట్, బియ్యపు తిప్ప, చామకూరిపాలెం, దర్భ రేవు, మర్రితిప్ప, రాజుల లంక, పసలదీవి, గ్రామాలకు చెందిన 887 గ్రూపులకు 8870 మంది సభ్యులకు రూ:15 కోట్ల 79 లక్షల 68,వేలు నమూనా చెక్కును మహిళలకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలకు హార్థిక పరిపుష్టిని కలిపించి వారి ముఖములలో వెలుగును నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక పండగ వాతావరణం లో జరుగు చున్నయని ఆయన అన్నారు.మొత్తం మండలంలో1577 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు నాలుగు విడతలకు గాను రూ: 63.19 కోట్లు ఆసరా రుణమాఫీ కింద డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. మీరు తీసుకున్న అప్పుకు వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తుందని ఎన్నికల ముందు చెప్పడం జరిగిందన్నారు.అన్న మాట ప్రకారం ఈ నాలుగు విడతతో మీ అప్పును తీర్చడం జరిగిందని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో నాలుగు విడతల్లో రూ:155 కోట్లు రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ:25 వేల కోట్లు డ్వాక్రా మహిళలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళగా ఒక గృహిణిగా ఐదు సంవత్సరాలు కాలంలో మీకు మంచి జరిగిందా లేదా ఊహించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమమునకు సమీకరణగా మీరందరూ పెద్ద ఎత్తున ఒక చోటికి వచ్చినమీరు ఈ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని ఈ మంచి విషయాలను మీతో పాటు నలుగురికి తెలిసేలా చేయాలన్నారు. తీర ప్రాంతంలో పట్టా భూమిగా ఉన్న 20, వేల ఎకరాలు ను జిరాయితీ భూమిగా మార్చి హక్కుదారులుగా చేయటం సామాన్య విషయం కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల్లాగా అవినీతి పక్షపాతం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. వాలంటరీ, సచివాలయం వ్యవస్థ ద్వారా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలును అందిస్తున్నామని ఆయన అన్నారు. దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు.

ఈ ప్రభుత్వానికి అండగా నిలవండి నిరంతరం ఈ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ ,ఎంపీపీ మైలా బత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, చామకూరిపాలెం గ్రామ సర్పంచ్ బొక్క రామస్వామి, ఎంపీటీసీ మల్లుల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కైలా లావణ్య ,వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు, ఎంపీడీవో రమణారావు, ఏపిఎం పద్మ, వివోలు, పెద్ద ఎత్తున డ్వాక్రా సంఘాల ప్రెసిడెంట్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం పార్లమెంట్ బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

### 100 బైకులు 15 కారులతో ర్యాలీగా వెళ్లిన తాడేపల్లిగూడెం బిజెపి నాయకులు





**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** నరసాపురం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గ నుండి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమశంకర్ రావు ఆధ్వర్యంలో భీమవరానికి 100 బైకులు 15 కారులతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి చేతుల మీదుగా పార్టీ కార్యాలయం ప్రారంభమవుతున్న ఈ సమయంలో రాష్ట్ర స్థాయి నాయకులు వస్తున్న ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం అనంతరం వీడ్కోలు చెప్పడానికి తరలి వెళ్తున్నామని నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కోట రాంబాబు పెదపోలు రాఘవులు నియోజకవర్గ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి పెంటపాడు మండల అధ్యక్షుడు దత్తు ప్రసాదు తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు పచ్చ రామకృష్ణ కొండేపాటి వెంకటేశ్వరరావు అయినపర్తి శ్రీదేవి వెంకటలక్ష్మి పడాల కావ్య రెడ్డి మార్నెట్ నరసింహమూర్తి ఇమ్మంది బెనర్జీ, సాయి పాండురంగారావు నారాయణ రాజ్యం శ్రీను ఇమ్మందివాసు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నరసాపురంలో వికసిత భారత సంకల్ప యాత్ర



నర్సాపురం, మేజర్ న్యూస్ :పురపాలక సంఘ పరిధిలోని స్థానిక పంజా సెంటర్ మిషన్ హై స్కూల్ రోడ్ లో గల జ్యోతి హాస్టల్ వద్ద"వికసిత హిభారత సంకల్ప యాత్ర" గురువారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను గురించి డిపార్ట్మెంట్ల వారీగా పథకాల అమలు తీరు గురించిసమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "వెహికల్ పై డెమో డిస్ప్లే కూడా సభ్యులకి చూపించడం జరిగింది. వికసిత భారత సంకల్ప యాత్ర" కు సంబంధించి క్యాలెండర్లను, డైరీలను, పుస్తకాలను, పాంప్లెట్లను, టోపీలను కూడా ఈ సమావేశానికి విచ్చేసిన సభ్యులందరికి అందజేశారు. హెల్త్ డిపార్ట్మెంట్ బ్యాంక్ సంబంధించి మేనేజర్లు రైల్వే డిపార్ట్మెంట్ , ఇన్సూరెన్స్ సంబంధించి డిపార్ట్మెంట్ హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ ఏజెన్సీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొని పథకాల అమలు తీరును వివరించారు. కూడా గ్యాస్ యొక్క పనితీరు అలాగే నూతనంగా అప్లై చేసుకున్న వారికి కూడా ఇక్కడ కొత్త కనెక్షన్ ఇవ్వడం కూడా జరిగింది. నర్సాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు మునుకోటి.వెంకటేశ్వర రావు పులపర్తి. వెంకటేశ్వరరావు, కంచర్ల నాగేశ్వరావు,రావూరి. ప్రసాద్,కొప్పర్తి.వెంకట్,లీగల్ సెల్,మరంపుడి.రాము, సత్యభారతిగారు నంద్యాల యస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ సోమేశ్వరరావు,సత్యనారాయణ మూర్తి డాక్టర్ సుప్రియ, జీ.జే. ప్రసాద్, జి సూర్యనారాయణ, విజయ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి అవ్వాలి





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తెల్లం రామలక్ష్మి

బుట్టాయిగూడెం:మేజర్ న్యూస్ : పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. బుట్టాయిగూడెం లోని దొర మామిడి అడ్డరోడ్డు నుండి బుసరాజుపల్లి వరకు నిర్వహించే బైక్ ర్యాలీని రాజ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలన్నా కొత్త పథకాలు రావాలన్నా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోని పేదవారికి అందుతున్నాయని ఆమె తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ జిల్లా బీసీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ అధికారం కోసం కల్లబొల్లి మాటలు చెపుతారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. రాజన్న రాజ్యం జగన్ తోనే సాధ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మొడియం రామ తులసి ఎంపీటీసీ తెల్లం రమణ తాళ్లూరి ప్రసాద్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో పేదరిక నిర్మూలనకు పెద్దపేట : బిజెపి నేత కబర్ధి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:**కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని తమ ప్రభుత్వం 2024-25 బడ్జెట్లో నాలుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చినట్టుగా నిర్మలా సీతారామన్ ప్రకటించారని బిజెపి కృష్ణాజిల్లా ఇన్చార్జ్ ఉన్నమట్ల కబర్ధి పాత్రికేయులకు తెలియజేశారు. రైతులు, మహిళలు, యువత పేదలను శక్తివంతం చేసేందుకు తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. 2047 నాటికి పేదరికాన్ని పారదోలాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టుగా కేంద్ర మంత్రి చెప్పారు. దేశంలోని నాలుగు కోట్ల మంది రైతులకు ఫసల్ భీమా యోజన కింద పంటల భీమా అందించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. పేదలకు జన్ ధన్ ఖాతాల ద్వారా రూ. 34 లక్షల కోట్లను అందించిన విషయాన్ని కేంద్ర మంత్రి ప్రస్తావించారు. 78 లక్షల మంది వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించినట్టుగా కేంద్ర మంత్రి చెప్పారు. ప్రపంచంలో వ్యాప్తంగా ఆర్థిక రంగం అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ భారత్ అన్ని రంగాల్లో వృద్ధిలో సాగిన విషయాన్ని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. భారత దేశ ప్రజల ఆదాయం 50 శాతం పెరిగిన విషయాన్ని మంత్రి గుర్తు చేసినట్లు కబర్ధి తెలియజేశారు

# అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్

## ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




**రాజమండ్రీ,మేజర్ న్యూస్:** తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే!

గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది.

ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది.

ఎవరీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడీలు మేఘన - మహేష్, శ్రీ సత్య- సంకేత్, మున్నా-హర్షల మరియు కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడీల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడీ షో రానున్న ఎపిసోడ్లకి ప్రతీకగా నిలిచాయి. ఇక, 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ భాగం కానున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ని చూసేందుకు మీరూ సిద్ధంకండ

## జిల్లాలో వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం కింద పింఛన్ల పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం తెల్లవారు జామున ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,72,841 మంది లబ్దిదారులకు ప్రభుత్వం రూ.81.59 కోట్లు విడుదల చేసింది. గురువారం తెల్లవారు జాము నుంచే జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో గ్రామ వాలంటీర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి ఆర్.విజయరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,72,841 మందికి ఈ పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుం దని, ఇందుకోసం రూ.81.50 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. తెల్లవారుజాము నుంచే ఇంటింటికి వెళ్ళి వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తున్నారని గురువారం రాత్రి 7.00 గంటల వరకు 2,16,458 మంది లబ్ధిదారులకు రూ.64.60కోట్లు (79.26శాతం)పంపిణీచేయడం జరిగిందన్నారు.

## బైట్ విద్యార్థులచే పెన్నాడలో వారం రోజులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:**భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పెన్నాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ జెఎన్టియు కాకినాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో పెన్నాడ గ్రామంలో వారం రోజులు పాటు ప్రత్యేక సేవా శిబిరం నిర్వహిస్తున్నామని శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలోగురువారం ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ తెలియజేశారు. ఈ శిబిరం ఈనెల ఒకటి నుంచి ఏడో తారీఖు వరకు జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్య శిబిరం, మొక్కలు నాటడం, స్త్రీల ఆరోగ్య అలవాట్లు, ఓటు హక్కు మరియు డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన సదస్సులు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఎంసిసి అతి ముఖ్యమైనది

**ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి**



**ఏలూరు,ఫిబ్రవరి 1:** ఎన్నికల నిర్వహణలో ఎంసిసి అతి ముఖ్యమైనదని డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయరాజు అన్నారు.స్థానిక కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో గురువారం నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల విధానము మరియు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (%వీజజ% )విధులపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ మరియు పథక సంచాలకులు డిఆర్డిఎ ఆర్.విజయ రాజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో నిష్పక్షపాతంగా,నిజాయితీగా వ్యవ హరించలన్నారు. కార్యక్రమంలో ఏలూరు తహశీల్దార్ బి.సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

## 3న సిఎం జగన్ పర్యటన దృష్ట్యా వాహనాలు దారి మళ్లింపు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈ నెల 3వ తేదీ శనివారం మద్యాహ్నం నేషనల్ హైవే ప్రక్క ఆశ్రం హాస్పిటల్ దగ్గరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి 'సిద్ధం' పబ్లిక్ మీటింగ్‌కు హాజరవుతున్నారని, అందువల్ల ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటునట్టు జిల్లా ఎస్.పి డి.మేరి ప్రశాంతి తెలిపారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నందున, వాహనదారులకు ఇతర ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండుటకు గాను,భారీ వాహనాలను ఈ క్రింద తెలిపిన ప్రదేశాలలో దారి మళ్లించడం జరుగుతుంది.వైజాగ్ వైపు నుంచి విజయవాడ,చెన్నై వైపు వెళ్ళు వాహనదారులు కత్తి పూడి జంక్షన్ వద్ద మళ్లింపు గొల్లప్రోలు-కాకినాడ,అమలాపురం,చించినాడ బ్రిడ్జి నర్సాపురం మొగల్తూరు-మచిలీపట్నం మీదుగా.పెరవలి/సిద్ధాంతం వద్ద మళ్లింపు.పెనుగొండ పాలకోల్లు నరసాపురం మొగల్తూరు మీదుగా తాడేపల్లిగూడెం/తణుకు వద్ద మళ్లింపు.భీమవరం నర్సాపురం-మొగల్తూరు లోసరి వంతెన మీదుగా వైజాగ్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు వాహనదారులు దేవరపల్లి వద్ద మళ్లింపు.దేవరపల్లి-గోపాలపురం కొయ్యలగూడెం- జంగా రెడ్డి గూడెం- జీలుగుమిల్లి-అశ్వారావు పేట-సత్తుపల్లి ఖమ్మం మీదుగా సూర్యాపేట,తాడేపల్లిగూడెం నుండి నల్లజర్ల- కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం జీలుగుమిల్లి. నారాయణపురం వద్ద మళ్లింపు దూబచర్ల భీమడోలు -ద్వారకాతిరుమల కామవరపుకోట-జంగారెడ్డిగూడెం.నెల్లూరు నుండి వైజాగ్ వైపు వెళ్ళు వాహనదారులు ఒంగోలు వద్ద మళ్లింపు తోవగుంట బాపట్ల - చీరాల రేపల్లె అవనిగడ్డ - మచిలీపట్నం చించినాడ- రాజోలు-అమలాపురం -కాకినాడ మీదుగా ఎనికే పాడు వద్ద మళ్లింపు.100 రోడ్డు మచిలీపట్నం హైవే హనుమాన్ జంక్షన్ వద్ద మళ్లింపు.నూజివీడు-రామన్న పేట అడ్డ రోడ్డు. ధర్మాజీగూడెం చింతలపూడి. హైదరాబాద్ నుండి వైజాగ్ వైపు వెళ్ళు వాహనదారులు సూర్య పేట వద్ద మళ్లింపు.ఖమ్మం వైరా సత్తుపల్లి- అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం



దేవరపల్లి మీదుగా.చిల్లకల్లు వద్ద బోనకలు వైరా సత్తుపల్లి-అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం దేవరపల్లి. ఇబ్రహీంపట్నం వద్ద మైలవరం తిరువూరు వి.ఎమ్. బంజారా సత్తుపల్లి జంగారెడ్డిగూడెం - దేవరపల్లి.ఏలూరు పట్టణం దాటి వెళ్ళే కార్లు,ఇతర చిన్న వాహనములను ఈ క్రింద తెలిపిన ప్రదేశాలలో వాహనాలను అవసరాన్ని బట్టి/రద్దీని బట్టి దారి మళ్లించడం జరుగుతుంది. విజయవాడ వైపు నుండి రాజమండ్రి వైపు వెళ్ళు కార్లు,ఇతర చిన్న వాహనములు సోమవరప్పాడు (జంగారెడ్డిగూడెం రోడ్డు వైపు జోగన్నపాలెం సీతంపేట రైల్వే గేటు తిరుమల డైరి.రాజమండ్రి వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళు కార్లు,ఇతర చిన్న వాహనములు కొవ్వలి బ్రిడ్జి కొవ్వలి గ్రామం పాల గూడెం గ్రామం మినీ బైపాస్ వట్లూరు, కలపర్రు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వాహనాలు ఏలూరు మీదుగా కాకుండా ఇతర మార్గాల ద్వారా ప్రయాణించ వలసిందిగా, ఆలాగే దారి మళ్లింపును గమనించి వాహనదారులు పోలీసు వారు తీసుకుంటున్న చర్యలకు సహకరించవలసినదిగా జిల్లా ఎస్.పి డి.మేరీ ప్రశాంతి కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో చిన్న తాడేపల్లి రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడియద్ద గ్రామానికి చెందిన నరెడ్ల చంద్రశేఖర్ (34) భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చంద్రశేఖర్ తాడేపల్లిగూడెంలో ఓ శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్ర గాయాల పాలైన చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలియజేశారు. విషయం తెలిసిన గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరి కొంతసేపు నిరసన తెలియజేశారు. గ్రామీణ ఎస్సై సురేష్ వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజ్ సేకరించే పనిలో విచారణ చేపట్టారు

## బహుజనుల రిజర్వేషన్లపై కుట్రలను ఎదుర్కొంటాం

**బహుజన సమాఖ్య**

**ఏలూరు,మేజర్ న్యూస్:** దేశస్థాయిలో యూనివర్సిటీలకు తలలా ఉన్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఓబిసి, ఎస్సి, ఎస్టీలపై ఆధిపత్య భావజాలంతో ఒడికట్టిన కుట్రలను ఎదుర్కొంటామని బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. యూనివర్సిటీలోని అధ్యాపక - అధ్యాపకేతర ఉద్యోగాల ప్రవేశం కొరకు తగిన అర్హతలు కలిగిన ఓబిసి , ఎస్సి, ఎస్టి అభ్యర్థులు లభ్యం కాకపోతే ఆ ఉద్యోగాలను జనరల్ అభ్యర్థులతో పూరించవచ్చని మార్గదర్శకాలను యుజిసి గతవారం విడుదల చేసింది . అధికారిక వెబ్సైట్లో సైతం పొందుపరిచింది. యూనివర్సిటీల్లో రిజర్వేషన్స్ తొలగించడమే లక్ష్యంగా ప్రారంభ దశకు మొదటి అడుగులు యుజిసి వేసిందని వెంకటేశ్వర్లు సందేహం వ్యక్తం చేశారు. తదుపరి దశలో ఓబీసీ , ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు అర్హత పొందని విధంగా మార్గదర్శకాలు సిద్ధం చేసి రిజర్వేషన్స్ వ్యవస్థకి సంపూర్ణంగా తిలోదకాలు ఇవ్వాలనేదే వారి లక్ష్యంగా అర్థం అవుతుందన్నారు. రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకమని ఆయన వివరించారు.ఈ అంశంపై సంబంధింత అధికారులను ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా సమగ్ర విచారణ చేయాలని బహుజన అధికారుల , ఉద్యోగుల సమాఖ్య భారత రాష్ట్రపతిని మొదలుకొని ప్రధానమంత్రి స్థాయి నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రి వరకు విజ్ఞప్తి చేస్తూ వివరణాత్మక వినతి పత్రాలను సమర్పించింది. ఇటువంటి కుట్ర పూరితమైన విధి - విధానాలను, విధాన నిర్ణయాలను రూపొందించడం మానుకోకపోతే దేశ స్థాయిలో ఉద్యమించవలసి వస్తుందని బహుజన సమాఖ్య జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెల్లడించారు. యుజిసి అధికారిక వెబ్సైట్లో నుంచి ఈ రిజర్వేషన్స్ వ్యతిరేఖ ప్రతిపాదనను తొలగించినప్పటికీ యుజిసి ప్రధాన కార్యాలయంలో సంభందిత డాక్యుమెంట్స్ని రద్దు చేస్తున్నట్టు జారీ చేసిన ఉత్తర్వులను నేషనల్ మీడియాకి వెల్లడించాలని బోఫ్ డిమాండ్ చేస్తోందన్నారు.

## ముసునూరు ఎంపిడిఓగా పద్మావతి బాధ్యతలు



**ముసునూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సిహెచ్ పద్మావతి దేవి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. సాదా రణ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏలూరు జిల్లా, భీమడోలు ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న ఆమెను ముసునూరు ఎంపిడిఓ బదిలీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడిఓ జి రాణి ని గుంటూరు జిల్లా బదిలీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ సూపరిడెంట్ కే సాయిరాం, సిబ్బంది పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## యువతకు ఆర్థిక సాయం అందించిన వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ నేత బొడ్డు నోబుల్



**కైకలూరు, మేజర్ న్యూస్:** కైకలూరు మండలం ఆనందరావుపేట గ్రామంలో క్రీడల్ని ప్రోత్సహిస్తూ యువతకు ఉత్తేజానిచ్చే విధముగా గ్రామంలో యూత్ యువకులకు వాలీబాల్ కిట్ కొనుగోలు కోసం ధన రూపంలో ఆర్థిక సాయం అందించిన వైఎస్ఆర్సిపి బొడ్డు నోబుల్ , ఆయన మాట్లాడుతూ దేశానికే వెన్నో ముక్క యువత చదువుల్లో క్రీడల్లో ముందుండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి

**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి పిడిఎస్ అక్రమ వ్యాపారానికి పాల్పడ్డాడు. ఏలూరు నగరంలో ఒకటో పట్టణ పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని కొంటూ అక్రమ సంపాదనకి తెరలేపాడు. ప్రభుత్వ ఉద్యోగిగా జీతం తీసుకుంటూ తనను ఎవరి ఆపేదంటూ తనదైన రీతిలో అధికారులకు కూడా భయపడకుండా పిడిఎస్ బియ్యాన్ని పిండిగా మార్చి విక్రయిస్తున్నాడు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## ట్రాక్టర్ ట్రక్కు కింద పడి మహిళ మృతి



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి మండలం ఫాతిమాపురం చెక్ పోస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చేందింది. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఎపి16 ఇబి 1142 బజాజ్ ప్లాటినా బైకు మీద మూగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్న తరుణంలో చెక్ పోస్ట్ దాటిన తర్వాత గోతులు దగ్గర బైకు సడన్‌గా గోతిలో పడిపోయింది.దీనితో ప్రగడవరం గ్రామానికి చెందిన సత్తినపల్లి వెంకన్న.ఎఫ్ ఆర్ ట్రాక్టర్ ట్రక్కు వెనక చక్రాల కిందపడి విసన్నపేట మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన. మౌనిక అనే మహిళ తీవ్రంగా గాయ పడ్డారు.ఆమెను చింతలపూడి గవర్నమెంట్ హాస్పిటల్‌కు ఆటోలోతీసుకెళ్లగా మృతి చెంది నట్లు సమాచారం.అదే బైక్ మీద ప్రయాణిస్తున్న.చింతలపూడి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన మేరీకి గాయాలు అయ్యాయి.

# జగన్‌ను ఇంటికి సాగనంపాలి

**కాళ్ళ,మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంను ఇంటికి పంపించేలాగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్ళ గ్రామంలో ఇంటింటికి టీడీపీ 'బాబుతోభవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం గురువారం నిర్వహించారు. తొలుత ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతోపాటు పెరిగిన విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు,ఇంటి,చెత్త పన్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పలువురు మహిళలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు.వైసిపి పాలనలో పంచాయతీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని తరగతుల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరించారు.ప్రస్తుత వైసిపి అధికారంలోకి వచ్చాక అన్ని తరగతుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వైసీపీ ప్రభుత్వం పరిపాలన చేతగాక ప్రతిపక్షాలపై దాడులు చేయిస్తుందని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలు సమస్యలు తీరుతాయ న్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జీవి నాగేశ్వరరావు, బండారు



వేణుగోపాలరావు,కోటి పాండురంగారావు, తోట ఫణిబాబు,మాజీ ఎంపీపీ ఆరేటి తాతాపండు, గ్రామాధ్యక్షుడు కొప్పినీడి గణపతి, ఉపసర్పంచ్ పన్నాసి అబ్బులు, పుప్పాల బుజ్జి, మొగళ్ళ షావుకారు, బండారు నాని, గనిశెట్టి రామచంద్రరావు, కడలి దుర్గాప్రదీప్, వీరమల్లు సురేష్, కోలా చంద్రశేఖర్, వానపల్లి శ్రీనివాసరావు, పెంటపాటి నాగేశ్వరరావు, మంతెన సుబ్బరాజు, టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జగన్ ది రైతు వ్యతిరేక పాలన - ఎమ్మెల్యే నిమ్మల





**నేటి నుంచి రైతు పోరుబాట పాదయాత్ర**

**పాలకొల్లు, మేజర్ న్యూస్:**జగన్ ఐదేళ్ల పాలన రైతు వ్యతిరేక పాలనగా మారినందుకు నిరసి స్తూ రైతు పక్షాన న్యాయం జరిగేందుకు పాలకొల్లు నియోజకవర్గంలో ఫిబ్రవరి రెండో తేదీ నుంచి మూడు రోజులపాటు రైతు పోరుబాట పాదయాత్ర చేస్తున్నట్లు పాలకొల్లుఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. రైతుకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో కూడా నా గళం వినిపిస్తానని తెలిపారు. అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో రైతుకు న్యాయం జరుగుతుందని భరోసా, ధైర్యం పాదయాత్ర ద్వారా కల్పిస్తానని చెప్పారు. ఆయన కార్యాలయంలో గురువారం టిడిపి జనసేన రైతు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడారు.జగన్ పాలనలో దగా,మోసపోయారన్నారు. వ్యవసాయంలో సాయం ఉన్నా అన్నదాత కు సాయం అందలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇన్పుట్ సబ్సిడీ గా చంద్రబాబు హెక్టార్ కు రూ 20వేలు అందించగా వైసీపీ ప్రభుత్వం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. జగన్ రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును చెల్లిస్తానని చెప్పి మర్చిపోతే టిడిపి అధినేత చంద్రబాబు ఆందోళనకు దిగితే అర్ధరాత్రి 11 గంటలకు చెల్లించారంటూ తెలిపారు. రైతును మర్చిపోయిన జగన్ కు పాలించే అర్హత లేదన్నారు. టిడిపిలో 50 శాతం సబ్సిడీకి యాంత్రికరణలు అందజేస్తే ఈ ప్రభుత్వంలో ఊసే లేదన్నారు. కష్టపడి పండించుకున్న ధాన్యం అమ్మకంలోనూ రైతులు కష్టాలతో పాటు అన్యాయానికి గురయ్యారు అన్నారు. పంటకాలవలు మురుగు డ్రైన్లలో గిద్దెడు మట్టి తీయడం గాని, రూపాయి మరమ్మత్తు పనులు చేయడం గాని జరగలేదని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. కౌలు రైతులతో పాటు ఆక్వా కొబ్బరి రైతులు కూడా దగా పడ్డారన్నారు. నియోజకవర్గంలో చేపట్టే రైతు పోరుబాట మొదటి రోజు పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామం నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. పాదయాత్రలో రైతులతో పాటు టిడిపి జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిద్దిరెడ్డి అప్పారావు, సెడగం సురేంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సచివాలయం, సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** గాంధీజీ కలలు కన్నా గ్రామస్వరాజ్యమును ముందుకు తీసుకువచ్చి,గ్రామ సచివాలయాలే గ్రామానికి పట్టుకొమ్మలుగా తీర్చిదిద్ది ప్రతి పేదవానికి, ప్రతి అక్క చెల్లెమ్మలకు, ప్రతి అవ్వాతాతలకు ఇలా ప్రతి ఒక్కరికి నేనున్నానని భోరోసా ఇచ్చేవే ఈ గ్రామ సచివాలయాలని అంతటి శక్తివంతమైన వ్యవస్థగా రూపుదిద్దుకున్నందుకు గాను ముఖ్యమంత్రి జగన్ కి కృతజ్ఞతలు తెలిపిన శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు. గురువారం కైకలూరు-2 లో 43.60 లక్షల నిధులతో నిర్మితమైన నూతన గ్రామ సచివాలయ భవనమునము ప్రారంభోత్సవకార్యక్రమము నకు ముఖ్యఅతిథిగాపాల్గొని,రిబ్బన్‌కట్ చేసిప్రారంభించారు. శిలాఫలకమును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవినీతి కి తావులేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమం ఫలాలు నేరుగా మీ ఖాతాలో జమ చేస్తున్న జగనన్నని మీరందరు ఆశీర్వదించాలన్నారు. అలాగే కైకలూరు సంత మార్కెట్ దగ్గర నుంచి శ్రీ శ్యామలంబ ఆలయం వరకు గల రోడ్డు 30 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టబోతున్న రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి లాంచనంగా పనులను ప్రారంభించారు. అంతేకాకుండా సయ్యద్ వీధిలో 12.20 లక్షల నిధులతో మంజూరైన నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకమును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సభలో రీ సర్వే కార్యక్రమం పూర్తయిందని రేపటి నుంచి స్వామిత్ర జరుగుతాయని, అలాగే కైకలూరు పట్టణమునకు ముఖ్య పట్టణముగా వైయస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ ఉండే విధంగా అన్ని సౌకర్యంతో అభివృద్ధిపరుస్తున్నామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, చెరుకువాడ బలరామరాజు, అబ్దుల్ హమీద్, గ్రామ సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ కోసం సిద్ధం




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు స్థానిక కొత్తపేట 43వ డివిజన్లో జగన్ కోసం మేం సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు పరిపాలన అందించడంలో తండ్రిని మించిన తనయుడు అని పలువురు జగన్ ను కొనియాడారు. ఆనాడు దివంగత నేత డాక్టర్ వై. యస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు జరపగా దానిని నిరుపేద కుటుంబాలకుఅందుబాటులో ఉండే విధంగా కార్పొరేట్ హాస్పిటల్లో శస్త్ర చికిత్సలు, వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోసం మేము ఎల్లవేళలా సిద్ధం గా ఉన్నామనిఅన్నారు. వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన మహిళలు, వృద్ధులు, వికలాంగులు అన్నారు. యువకులతో జై జగన్ ం జై జై జగన్ అంటూ పురవీధులన్నీ మారుమ్రోగాయి .ఈ సందర్భంగా కార్పొరేటర్ జనపరెడ్డి కనక శ్రీ రాజేశ్వరి కృష్ణ మాట్లాడుతూ ఇదేవిధంగా మూడవ తేదీ శనివారం ముఖ్యమంత్రి నిర్వహించే బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటీవల అనారోగ్యానికి గురైన పాతాళ రమణమ్మకు సన్నీ రాయుడు, రిజ్వాన్ వారి చేతుల మీదుగా తక్షణ ఆర్థిక సహాయంగా 3 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జనపరెడ్డి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు వెల్లంకి రాజు,గొంతిన రామకృష్ణ, నక్క నాగేశ్వరరావు,భావిశెట్టి కేశవ, సంబంగి కిరణ్, సృజన కుమార్,శేఖర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనానికి వాహనానికి మధ్య 20 మీటర్ల దూరం ఉండాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వాహనానికి వాహనానికి మధ్య 20 మీటర్ల దూరం ఉండేలా రోడ్డుపై వాహనాన్ని నడపాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.స్వామి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఏలూరు కొత్త బస్టాండు వద్దగల ఆటో స్టాండ్ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగహన కల్పించారు.వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ను ఎప్పటికప్పుడు ఫోర్స్‌లో ఉండేలా చూసుకోవడంతో పాటూ రోడ్డుపై నడిపే ప్రతి వాహనంలో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు అజ్మీరా బద్దు, జి.స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులు రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** చదువుతో పాటూ రహదారి భద్రత నియమాలను తెలుసుకోవడం ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి అన్నారు .జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం నూజివీడు సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగహన కల్పించారు.బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు క్యూ పద్ధతిని పాటించడం వలన కిందపడి గాయాలు పాలుకాకుండా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి, ప్రిన్సిపల్ చిన్నపు రెడ్డి,ఆర్టీసీ లి డిఎమ్, పవన్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.